

మాట్లాడుతున్న డాక్టర్ విక్రమ్‌కుమార్

దేశంలో హిమోఫిలియా బాధితులు ఎక్కువే

డాక్టర్ విక్రమ్‌కుమార్

బేగంపేట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):ప్రపంచంలో ఇండియాలోనే హిమోఫిలియా బాధితులు ఎక్కువ మంది ఉన్నారని ప్రముఖ హిమోటాలజీ వైద్య నిపుణులు విక్రమ్‌కుమార్ వెల్లడించారు. ఇతర దేశాల్లో కంటే భారత్‌లోనే బాధితుల సంఖ్య అధికంగా ఉందన్నారు. వరల్డ్ హిమోఫిలియా డే పురస్కరించుకుని రాజ్‌భవన్ రోడ్డులోని అశ్విన్ హాస్పిటల్‌లో ఉచిత సేవలు అందిస్తున్న హిమోఫిలియా ట్రీట్‌మెంట్ సెంటర్ ప్రజలకు అందుబాటులోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా వ్యాధిగ్రస్తులకు తపాడియా డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు 25 మందికి ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. హిమోఫిలియా హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆధునిక వైద్యం అందుబాటులోకి వస్తున్నప్పటికీ బాధితుల సంఖ్య పెరుగుతోందన్నారు. పూర్తిగా వ్యాధి నయం కాకుండా ఉపశమనం కలిగేందుకు ఆధునిక వైద్య చికిత్స, మందులు అందుబాటులోకి వస్తున్నాయని విక్రమ్‌కుమార్ తెలిపారు. హిమోఫిలియా బాదితులకు ఉచిత వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు అశ్విని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సీతాదేవి తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రమణి, తపాడియా డయాగ్నస్టిక్ సెంటర్ ఎండీ రాధేశ్యామ్ తపాడియా, హిమోఫిలియా హైదరాబాద్ చాప్టర్ ఉపాధ్యక్షులు హేమంత్‌కుమార్, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

● కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన



అంబేడ్కర్ విగ్రహం వద్ద కూర్చొని నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఏడో రోజు కొనసాగింది. ఆ మేరకు జూబ్లీహిల్స్‌లోని అంబేడ్కర్ వర్సిటీ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కూర్చొని నిరసన తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ పార్ట్‌టైం అధ్యాపకులు మద్దతు పలికారు. క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టేలోపు యూజీసీ పే స్కేల్ (బేసిక్, డీఏ, హెచ్‌ఆర్‌ఏ, 3 శాతం ఇంక్రిమెంట్) ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం సలహాదారుడు డా.కె.యాదగిరి, కోశాధికారి డా.వై.కుమార్, కాంట్రాక్టు అధ్యాపకులు డి.కోటేశ్వరరావు, డా.పడాల లక్ష్మణ్, డా.సునీల్‌కుమార్, నర్సయ్య భట్టు పాల్గొన్నారు.

స్నేహితుడికి అప్పు ఇచ్చి..
ఉద్యోగం పోగొట్టుకొని..

బంజారాహిల్స్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): అప్పు చెల్లించకుండా స్నేహితుడు పారిపోయాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిలింనగర్ పీఎస్ పరిధిలో ఈ ఘటన జరిగింది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలు.. ఫిలింనగర్ పద్మాలయ అంబేడ్కర్‌నగర్‌కు చెందిన ఎస్ ప్రవీణ్ కుమార్, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఇదే కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న టి.ప్రశాంత్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరి మధ్య స్నేహం పెరిగింది. తనకు అవసరాలు ఉన్నాయని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రశాంత్ కోరాడు. దీంతో బంధువుల వద్ద నుంచి డబ్బు తీసుకొని పలు దఫాలుగా ఐదు లక్షల రూపాయలు ప్రవీణ్ సమకూర్చాడు. ఆరు నెలల్లో ఇచ్చేస్తానని చెప్పిన ప్రశాంత్ ఉద్యోగానికి వెళ్లడం ఆపేశాడు. అతని ఇంటికి వెళ్లి అడగగా మరో ఆరు నెలల వ్యవధి కావాలని కోరాడు. ఆ తరువాత ఇల్లు ఖాళీ చేసి ఎక్కడికో వెళ్లిపోయాడు. అతని ఫోన్‌కు కాల్ చేసే స్విచ్ ఆఫ్ అని వస్తుంది. బంధువులకు సమాధానం చెప్పుకోలేక ప్రవీణ్ మానసికంగా కుంగిపోయాడు. ప్రశాంత్ వెతికే క్రమంలో ఉద్యోగం పోగొట్టుకున్నాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఫిలింనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెత్త వేస్తే సైరన్

ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరా

- వ్యర్థాల పారబోతకు వస్తే.. హెచ్చరిక, ఫొటోలు తీస్తుంది..
- ప్రయోగాత్మకంగా బంజారాహిల్స్‌లో అమలు
- విజయవంతం అయితే మిగతా ప్రాంతాలకు..

చెత్త రహిత నగరం అనే పిలుపు కొన్ని సంవత్సరాలుగా వినిపిస్తున్నది. కాని ఇటు సిబ్బంది నిర్లక్ష్యం.. ప్రజల బాధ్యతారాహిత్యం వెరసి ఇప్పటికే బస్తీల్లో ఏ కార్నర్‌లో చూసినా కుప్పలు తెప్పలుగా ఇదే కనిపిస్తుంది. ఇంట్లోని చెత్త గడప వద్దకు వచ్చే రిక్షాల్లో వేయాలని జీహెచ్ఎంసీ అనేక సందర్భాల్లో సూచించింది. నగర వాసులు మాత్రం ఎక్కడైన సరే ఖాళీ స్థలం కనిపిస్తే చాలు చెత్తకుండీగా మారుస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంతో రెండు రోజుల పాటు ఎత్తకపోతే రోడ్డు మొత్తం చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు దుర్వాసన వ్యాప్తి చెందుతోంది. ప్రస్తుతం ఓపెన్ గార్బేజీ పాయింట్ వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరా ఏర్పాటు చేసింది. అది చెత్త వేసేందుకు వచ్చిన వారిని గుర్తించి హెచ్చరిస్తుంది. ఫొటోలూ తీస్తోంది.


ఎన్‌బీటీనగర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా, సైరన్

బంజారాహిల్స్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): చెత్త రహిత నగరంగా కోసం ఇప్పటికే పలు ప్రయోగాలు చేసిన జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పుడు సాంకేతికత ఉపయోగించి వినూత్న తరహా ప్రయోగాలకు సిద్ధమయ్యారు. గతంలో ఓపెన్ గార్బేజీల వద్ద చెత్తను మొత్తం శుభ్రం చేసి ముగ్గులు వేయించారు. పచ్చని మొక్కలు ఏర్పాటు చేయించారు. చెత్త వేయడానికి వచ్చిన వారికి పూలదండలు వేసి సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న మహిళా సమాఖ్యలతో కలిసి బహిరంగంగా చెత్త వేయవద్దంటూ ర్యాలీలు సైతం నిర్వహించారు. కానీ ఇంకా కొన్ని చోట్ల మార్పు రాకపోవడంతో అధికారులు వినూత్న తరహా ప్రయోగాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్బీటీనగర్ సాయిరాం స్కూల్ వద్ద ఉన్న ఓపెన్ గార్బేజీ పాయింట్ వద్ద సాంకేతికత వినియోగించి వాయిస్ అసిస్టెన్స్ కెమెరాను ఏర్పాటు చేశారు. ఈ పాయింట్లో చెత్త వేయడానికి వచ్చిన వారిని కెమెరా సెన్సార్లు గమనించి వాయిస్ కంట్రోల్‌కు సందేశం పంపుతారు. క్షణాల్లో ఇక్కడ చెత్త వేయవద్దంటూ తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో మైక్‌లో హెచ్చరికలు వస్తాయి. ఇలా వాయిస్ రావడంతో చుట్టుపక్కల వారి చూపు కూడా చెత్త వేస్తున్న వారి వైపు మళ్లుతుంది. వారు వెనుకడుగు వేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. వారి ఫొటోలను నిఘా నేత్రాలు తీసి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీసు అధికారులకు సైతం చేర్చుతుంది. చెత్త వేసే వారిని హెచ్చరించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

మిగతా ప్రాంతాల్లోనూ

బంజారాహిల్స్ ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలు విజయవంతమైతే మిగతా ప్రాంతాల వద్ద ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ తరహా ప్రయోగం ఇక్కడ విజయ వంతమైతే జూబ్లీహిల్స్ సర్కిల్-18లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. సీఎస్ఆర్ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుతం బంజారాహిల్స్ రోడ్ నం.10లోని అల్కరీం హోటల్, నందినగర్ లోని ముస్తఫా మజీదు, కొత్త చెరువు చుట్టూ, షేక్‌పేటలోని కొన్ని ఎంపిక చేసిన కొన్ని ప్రాంతాల్లో, టీడీపీ ఆఫీస్ వెనుక ఉన్న ఇందిరానగర్ బస్తీలో వాయిస్ అసిస్టెన్స్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పడేసి వెళితే..

ఈ తరహా టెక్నాలజీలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు చెత్త అక్కడే చెత్త వేసి వెళ్తే.. వెంటనే స్థానిక ఎస్ఎఫ్ఏతో పాటు చెత్తను సేకరించి ఆటో రిక్షా కార్మికుడికి సైతం ఈ సందేశం, వీడియో, ఫొటో చిత్రాలు వెళ్తాయని అధికారులు తెలిపారు. తద్వారా వారిని గుర్తించి మరోసారి చెత్త వేయ కుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.


సభకు వెళ్తున్న బస్సులకు జెండా ఊపుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనదని ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ విమర్శించారు. వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతత్సోవ సభకు యూసుఫ్‌గూడ చౌరస్తాలో పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం సభకు వెళ్లే బస్సులు, కారులకు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి రాజ్‌కుమార్ పటేల్, అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి బలపాక నర్సింగ్ దాస్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీల అమలులో విఫలం'

బేగంపేట: ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో విఫలమైందని సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ ఎలిగల మహేష్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం వరంగల్ సభకు వెళ్లేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కొద్ది నెలల్లోనే ఈ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే కేసీఆర్ వరంగల్‌లో సభ ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో అహ్మద్, జకీర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ నేతల ఆధ్వర్యంలో..

ఖైరతాబాద్ : బీఆర్ఎస్ నియోజకవర్గ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గజ్జెల ఆనంద్ కుమార్‌ల ఆధ్వర్యంలో మేళతాళాలతో బస్తీల నుంచి కార్యకర్తలు, మహిళలను సమీకరించారు. భారీ గణపతి విగ్రహం చౌరస్తా నుంచి సభకు బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు పార్టీ పతాకాన్ని మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు.

జెండా ఎగురవేసిన మాజీ కార్పొరేటర్

అమీర్‌పేట: ఎల్కతుర్తి రజతోత్సవ మహాసభకు అమీర్‌పేట డివిజన్ నుంచి ఆ పార్టీ శ్రేణులు ఆదివారం భారీగా తరలివెళ్లారు. ఉదయం 9.30 గంటలకు సత్యం టాకీస్ చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నామన సంతోష్ మణి కుమార్ ప్రవీణ్ రెడ్డి, ప్రహ్లాద్ సింగ్, గిరి యాదవ్, వనం శ్రీనివాస్, గుడిగే శ్రీనివాస్ యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, మోత్కుపల్లి రమేష్, లక్ష్మి, రాజేశ్వరీ తదితరులు ఉన్నారు.

కృష్ణకాంత్ పార్కు వద్దకు చేరుకొని...

పంజాగుట్ట : ఎల్కాతుర్తిలో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు కృష్ణకాంత్ పార్క్ వద్దకు పార్టీ శ్రేణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య, బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు.

● 'అగర్వాల్ సమాజ్' శాంతి ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న అగర్వాల్ సమాజ్ సంఘం ప్రతినిధులు, ప్రజలు

తెలంగాణ అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు సంతాపం తెలియజేస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్‌ప్లాజా నుంచి ఎన్టీఆర్ మార్గంలో ఉన్న హనుమాన్ దేవాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. కార్యక్రమం సంస్థ అధ్యక్షుడు మనీష్ అగర్వాల్ ఆధ్వర్యంలో జరిగింది.

ఖైరతాబాద్,ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి)

● మృతులకు నివాళి



పహల్గాం ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి మధురానగర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శ్రీసాయిరాం గార్డెన్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. మాజీ సైనిక అధికారులు భాస్కరరావు, బ్రహ్మారెడ్డి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ జ్ఞాన శేఖర్, భవాని, వ్యక్తిత్వ వికాస నిపుణులు నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి)

అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

బంజారాహిల్స్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): అనారోగ్య కారణాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లో నివసించే సత్తయ్య(48) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొద్ది రోజులుగా పలు రకాల నొప్పులతో సతమతమవుతున్నాడు. ఈ నెల 26న నొప్పులు తట్టుకోలేక ఎలుకల మందు తాగాడు. వాంతులు కావడంతో వెంటనే కుటుంబసభ్యులు అతడిని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతను మరణించాడు. కేసు దర్యాప్తులో ఉంది.

శుభకార్యానికి వెళ్లొచ్చే సరికి .. ఇల్లు గుల్ల

బంజారాహిల్స్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): శుభకార్యానికి వెళ్లి వచ్చే సరికి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోని బంగారం, నగదును తస్కరించిన ఉదంతం బంజారాహిల్స్‌లో జరిగింది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 ఫస్ట్‌ల్యాన్సర్‌కు చెందిన బషీర్ బిన్ బిల్లాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి ఈనెల 25న అరంగర్‌లో నిర్వహిస్తున్న శుభకార్యానికి వెళ్లారు. తిరిగి వచ్చే సరికి తాళం పగులకొట్టి ఉండటాన్ని గమనించాడు. లోపలకు వెళ్లి చేస్తే బీరువాలో దాచిన 50 తులాల వెండి, ఏడు గ్రాముల బంగారు ఆభరణాలు, 65 వేల రూపాయల నగదు తస్కరణకు గురైనట్లు తెలుసుకున్నాడు. వెంటనే బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలానికి చేరుకొని వారు పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

18న గాయత్రిహిల్స్ కాలనీ ఎన్నికలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ రోడ్ నం. 10లోని గాయత్రిహిల్స్ కాలనీ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఎన్నికలు మే 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. గత కమిటీ పదవీ కాలం ఏప్రిల్‌తో ముగియడంతో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కాలనీ సీనియర్ సభ్యుడు ఇస్మాయిల్ నేతృత్వంలో జరిగిన మీటింగ్‌లో పలు తీర్మానాలు చేశారు. నూతన కమిటీ నియామకానికి ఇదేనెల 11న నామినేషన్లు ఉంటాయని, 13న ఉపసంహరణ చేసుకోవచ్చునని సభ్యులు తెలిపారు. మే 18వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మెంబర్‌షిప్ డ్రైవ్‌లో 1000 ఇచ్చి నమోదు చేసుకున్న ప్రతీ నివాసానికి ఓటు హక్కు కల్పిస్తామన్నారు. 7వ తేదీ తుదిగడువు వెల్లడించారు. కార్యక్రమంలో కాలనీ సీనియర్ సభ్యులు రాఘవులు, మల్లేష్, జయప్రసాద్, నారాయణ రావు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సంతకాలు సేకరిస్తున్న ఆర్గనైజేషన్ ప్రతినిధులు

సంతకాల సేకరణ

●ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాలి : సేవ్ ఎర్త్ ఆర్గనైజేషన్

ఖైరతాబాద్,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): పహల్గాం ఉగ్రదాడిలో అమాయకులైన పర్యాటకులను నిర్దాక్షిణ్యంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదాన్ని నామరూపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదివారం సంతకాల సేకరణ జరిగింది. సేవ్ ఎర్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లేక్‌వ్యూ పార్కు, ఖైరతాబాద్ భారీ గణపతి ప్రాంగణం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. వందలాది మంది సంతకాలు చేసిన ప్రతులను గవర్నర్‌కు సమర్పించనున్నామని సంస్థ సభ్యులు తెలిపారు. అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించామని సంస్థ ప్రతినిధి రంజిత్‌కుమార్ తెలిపారు.

'ఫుడీస్ ఇన్ హైదరాబాద్' సందడి

అమీర్‌పేట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక హోటళ్లలో ఆదివారం ఫుడీస్ ఇన్ హైదరాబాద్ రీలోడెడ్ గ్రూప్‌నకు చెందిన ఫుడ్ బ్లాగర్స్ సందడి చేశారు. ఆయా హోటళ్లలో ఆహార పదార్థాలను రుచి చూశారు. రుచి, శుచి ఆధారంగా రేటింగ్స్ ఇచ్చారు. తాజా కిచెన్‌లో మినీ థాలీ ప్రారంభించారు. హోటల్‌లో పరిశుభ్రత బాగుందని ప్రశంసించారు. సుమారు 20 ఫుడ్ బ్లాగర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ఆహార పదార్థాలను రుచి చూస్తున్న ఫుడ్ బ్లాగర్స్


మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యురాలు ఉమ

మిస్ వరల్డ్ పోటీలు అవసరమా? : ఎస్‌యూసీఐ

ఖైరతాబాద్,ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ అవసరమా? అని ఎస్‌యూసీఐ కేంద్ర కమిటీ సభ్యురాలు కే ఉమ ప్రశ్నించారు. సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎస్‌యూసీఐ-కమ్యూనిస్టు) 77వ వ్యవస్థాపక దినోత్సవం ఆదివారం సైఫాబాద్ స్మామాట్ కాంప్లెక్స్‌లోని అంబేడ్కర్ రిసోర్స్ సెంటర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యవక్తగా ఆమె హాజరై కామ్రేడ్ శిబ్దాస్ ఘోష్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. దేశంలో ప్రతీనిమిషానికి 11 మంది మహిళలపై అత్యాచారం జరుగుతోందన్నారు. గతేడాది దేశ వ్యాప్తంగా 13 వేల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. దేశంలో ప్రతి ముగ్గురు యువకుల్లో ఇద్దరు నిరుద్యోగులుగా మాగ్గిపోతున్నారన్నారు. రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మురహరి మాట్లాడుతూ ఉగ్రవాదానికి మూలకారణం అమెరికానేనని అన్నారు.

● 'మన్‌కీ బాత్' వీక్షణ



బంజారాహిల్స్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ప్రధాన మోదీతోనే దేశ రక్షణ సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బంజారాహిల్స్ సాగర్ సొసైటీలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి ఆయన మన్ కీ బాత్‌ను ఆదివారం వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి, నేతలు డా.గౌతమ్ రావు, ప్రేమ్ సింగ్ రాథోడ్, సారంగుల అమర్ నాథ్, లాయక్ అలీ, మేచినేని శ్రీనివాస్, ప్రేమ్ రాజ్, భోజి రెడ్డి, గడ్డం వెంకటస్వామి, పల్లె వీణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● తైక్వాండో పోటీలు విజయవంతం

యూసుఫ్ గూడ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్-2025 పోటీలు విజయవంతమయ్యాయి. తెలంగాణ తైక్వాండ్ అసోషియేషన్, జూనియర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహించిన కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఇందుకు కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం వేదికైంది. చివరిరోజు విజేతలకు జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం జరిగిన సభలో అసోషియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. ఆటలో తనకు తాను రక్షించుకొని ప్రత్యర్థిని మట్టికరిపించడమే తైక్వాండో లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.


తైక్వాండోలో తలపడుతున్న చిన్నారులు

వైద్యులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

● కిమ్స్ సీఈఓ డాక్టర్ భాస్కర్‌రావు

- ● డెర్మటో సర్జరీకి పెరుగుతున్న ప్రాధాన్యం
- ● కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వర్క్‌షాప్
- ● భారత్, నేపాల్‌ల నుంచి 300 మంది వైద్యుల హాజరు

రాంగోపాల్‌పేట్ ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : డెర్మటాలజీ విభాగంలో డెర్మటో సర్జరీ అనే ఉప విభాగానికి ప్రాధాన్యం పెరుగుతోందని, ఈ విషయంలో నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే రోగులకు మెరుగైన ఫలితాలను అందించగలమని కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు అన్నారు. కిమ్స్ ఆస్పత్రి ఆడిటోరియంలో ఆదివారం ఏసీఎస్(ఐ) ఈసీ, అకాడమీ సమన్వయంతో డెర్మటోసర్జరీపై రోజువారీ ప్రాక్టీసులో అభివృద్ధి చెందుతున్న డెర్మటోసర్జరీ, ప్రెసిషన్, ప్యాషన్, ఎక్సలెన్స్ అండ్ ప్రొగ్రెస్ అనే ఇతివృత్తంతో సదస్సు జరిగింది. ఈ సదస్సులో సుమారు 300 మందికి పైగా డెర్మాటాలజిస్టులు పాల్గొన్నారు.

కుట్లు వేసే టెక్నిక్స్‌తో పాటు శస్త్రచికిత్స నైపుణ్యాలను పెంచుకునేందుకు దీన్ని సమర్థంగా ఉపయోగించుకుంటున్నారు. డాక్టర్ కొణతం రాజ్య లక్ష్మీ నేతృత్వం వహించగా జాతీయ వర్క్‌షాప్ సమన్వయకర్త టి.శిరిష, టీఎస్ఐఏడీవీఎల్ అధ్యక్షులు డాక్టర్ వి.రమేష్, కార్యదర్శి డాక్టర్ రామచందర్ దారక్, వైద్యులు అంచల పార్థసారథి, ఏఎస్ కుమార్, నితిన్ జైన్, యోగేష్ భింగ్రాడియా, నందిత, నితిన్ బార్డే, మానస్ రంజన్ ఫుకాన్, తేజస్విని సలుంకే, ఆనంద్ వగ్గు, జ్యోత్స్న గంప, రాకేష్ కుమార్ పాల్గొన్నారు



సదస్సులో పాల్గొన్న వైద్యులతో కిమ్స్ సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

మహంకాళి దేవాలయంలో అన్నదానం

తిరుమలగిరి ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): లాల్‌బజార్ మహంకాళి దేవాలయంలో అమావాస్య సందర్భంగా అమావాస్య అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. కంటోన్మెంటు బోర్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో యశ్వంత్‌కుమార్ పర్యవేక్షణలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయం వద్ద ప్రతీ అమావాస్యకు అన్నదాన కార్యక్రమం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కంటోన్మెంటు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ప్యారసాని గౌరీశంకర్, ప్యారసాని భాగ్యశ్రీ, ఎర్రోళ్ల రుక్మయ్య, దర్శన్ రెడ్డి, పి.రాజు, రాజా రెడ్డి, ఉమేష్, వేణుగోపాల్, జాన్, సంతోష్, అనురాధ రెడ్డి, పద్మ, రాగిణి, రజిని, లావణ్య, హన్మంత్‌లు పాల్గొన్నారు.

బోయినపల్లిలో..

ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని బోయినపల్లిలోని బాపూజీనగర్ నల్లపోచమ్మ, తోకట్ట కట్టమైసమ్మ, జయనగర్‌లోని పోచమ్మ ఆలయాల్లో అమావాస్య పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయాల్లో జరిగిన పూజలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్‌కుమార్ ముదిరాజ్, రామారావు, దుర్గయ్య, నర్సింహ, కాంపల్లి శ్రీకాంత్, సాయి పంతులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ సీఐ సరస్వత్, రైల్వే జీఆర్పీ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్, ఆర్పీఎఫ్ ఎస్సై వెంకటేశ్వర్‌రావుల ఆధ్వర్యంలో ఆదివారం రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. బాంబు స్క్వాడ్ బృందంతో పాటు రైల్వే పోలీసులు అన్ని రైల్వే ప్లాట్‌ఫాంలు, వెయిటింగ్ రూమ్‌లు, స్టాల్స్, పార్సిల్ సెక్షన్లలో తనిఖీలు నిర్వహించారు. సికింద్రాబాద్ నుంచి వివిధ రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులు సురక్షితం గా గమ్యస్థానాలకు చేరడానికి ఆర్పీఎఫ్ రక్షణగా ఉంటుందన్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే 139 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. రైళ్లలో ఆర్పీఎఫ్ పోలీసుల బందోబస్తు ఉంటుందని ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు.



తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్పీఎఫ్ ఎస్సై వెంకటేశ్వర్‌రావు



కాలనీవాసులతో మాట్లాడుతున్న మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

మారేడుపల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ అన్నారు. ఆదివారం వార్డు5లోని ఎస్‌బీహెచ్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కాలనీలో పర్యటించి స్థానికులతో సమావేశం అయ్యారు. కాలనీవాసులు పలు సమస్యలను రామకృష్ణ దృష్టికి తీసుకోవచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోర్డు అధికారులు, సీఈఓ దృష్టికి తీసుకువెళ్ళి త్వరలోనే సమస్యలు పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ కంటోన్మెంట్ కో కన్వీనర్ సతీష్, వార్డు 5 బీజేపీ అధ్యక్షులు బల్దా సంతోష్, స్థానికులు పాల్గొన్నారు.

మిస్ వరల్డ్ పోటీలను నిలిపివేయాలి : డీబీఎఫ్

బౌద్ధనగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో మే 10 నుంచి 31 వరకు నిర్వహించే మిస్ వరల్డ్ అందాల పోటీలను నిలిపివేయాలని దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. ఆదివారం సీతాఫల్‌మండిలో అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞాన మాలను వేశారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ ఆధునిక యుగంలో స్త్రీలను ఆటబొమ్మలుగా చూడటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో శారదా, అనిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాలను వేసిన దళిత బహుజన ఫ్రంట్ సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న బి.సంతోష్ కుమార్

అభివృద్ధి కార్యక్రమాలపై సమాచారం ఇవ్వడం లేదు

మారేడుపల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజోతి) : కంటోన్మెంట్ బీజేపీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, కమిటీ సభ్యులకు ఎలాంటి సమాచారాలు ఇవ్వకుండా ప్రస్తుతం కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ కార్యక్రమాల కొనసాగింపుపై అభ్యంతరం వ్యక్తం ఆదివారం ఐదో వార్డు బీజేపీ అధ్యక్షుడు బల్దా సంతోష్ కుమార్ అధ్వర్యంలో కమిటీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయితే ఇటీవల కాలంలో కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ మెంబర్‌గా బాధ్యతలు స్వీకరించిన భానుక నర్మదా మల్లికార్జున్‌లు వివిధ వార్డులు, కాలనీలు/ బస్తీల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తమకు సమాచారం ఇవ్వకపోవడాన్ని ఆవేదన కల్పిస్తుందని అన్నారు. తమకు సమాచారం ఇవ్వకపోవడాన్ని అగౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు విజయ్ యాదవ్, ఏ.వీరేష్, బి.శంకర్, బాబు, బీమ్, నాగరాజు, మల్లేష్, శ్రీనివాస్, శంకు, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.



కాలనీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభిస్తున్న బోర్డు సీఈవో మధుకర్ నాయక్, నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి

ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

బోయినపల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ఒకటో వార్డు బోయినపల్లిలో గల సంచారపురి కాలనీ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి. ఈ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డిలు పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కంటోన్మెంట్ ప్రాంతంలో సంచారపురి కాలనీ అన్ని కాలనీలు/బస్తీలకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. కాలనీలో ఎలాంటి పండుగలనైనా అందరూ ఒకేచోట చేసుకోవడం, ప్రతి నెలలో కాలనీ మీటింగ్‌లు పెట్టుకుని చర్చించుకోవడం, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తుండడం శుభపరిణామమని అన్నారు. ఈ కాలనీకి ఎలాంటి సమస్య వచ్చినా పార్టీలకు అతీతంగా నాయకులు సాయంచేయడం మరో ప్రత్యేకత అని అన్నారు. కాలనీకి రాబోయే రోజుల్లో తనవంతు సహాయ సహకారాలు అందచేస్తామని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు దివాకర్, రఘునాథ్, గోపి, నరేందర్‌రెడ్డి, రామరాజు, బాలరాజు, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ విక్రమ్‌కుమార్

దేశంలో హీమోఫిలియా బాధితులు ఎక్కువే

● డాక్టర్ విక్రమ్‌కుమార్

బేగంపేట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):ప్రపంచంలో ఇండియాలోనే హీమోఫిలియా బాధితులు ఎక్కువ మంది ఉన్నారని ప్రముఖ హీమోటాలజీ వైద్య నిపుణులు విక్రమ్‌కుమార్ వెల్లడించారు. ఇతర దేశాల్లో కంటే భారత్‌లోనే బాధితుల సంఖ్య అధికంగా ఉందన్నారు. వరల్డ్ హీమోఫిలియా డే పురస్కరించుకుని రాజ్‌భవన్ రోడ్డులోని అశ్విన్ హస్పిటల్‌లో ఉచిత సేవలు అందిస్తున్న హీమోఫిలియా ట్రీట్‌మెంట్ సెంటర్ ఏడాది పూర్తయిన సందర్భంగా వ్యాధిగ్రస్తులకు తపాడియా డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు 25 మందికి ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. హీమోఫిలియా హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆధునిక వైద్యం అందుబాటులోకి వస్తున్నప్పటికీ బాధితుల సంఖ్య పెరుగుతోందన్నారు. పూర్తిగా వ్యాధి నయం కాకుండా ఉపశమనం కలిగేందుకు ఆధునిక వైద్య చికిత్స, మందులు అందుబాటులోకి వస్తున్నాయని విక్రమ్‌కుమార్ తెలిపారు.

హీమోఫిలియా బాధితులకు ఉచిత వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు అశ్విని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సీతాదేవి తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రమణి, తపాడియా డయాగ్నస్టిక్ సెంటర్ ఎండీ రాధేశ్యామ్ తపాడియా, హీమోఫిలియా హైదరాబాద్ చాప్టర్ ఉపాధ్యక్షులు హేమంత్‌కుమార్, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం నాయకులు

సామాజిక, ఆర్థికాభివృద్ధికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

● తెలంగాణ వంజరి సంఘం నాయకుల డిమాండ్

తార్నాక, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో వంజరి కులస్థుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం తార్నాకలోని వంజరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కాలేరు విశ్వనాధం మాట్లాడుతూ వంజరి కులస్థుల సామాజిక అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ భగయాత్‌లో తెలంగాణ వంజరి ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం బాధాకరమని, వెంటనే రూ. 5 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సాల్వేరు ముత్తయ్య, మైసరి మాణిక్ ప్రభు, కాలేరు సురేందర్, భానుక ఆంజనేయులు, సాల్వేరు కృష్ణ, ఎదుగని హరినాథ్, ముజకరి రవీందర్, లక్ష్మీనారాయణ, ఆముద్ద విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ ప్రోగ్రామ్

కమ్యూనిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా తిరుమలగిరి డివిజన్ ఏసీపీ జీ.రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం రవి కాలనీలో స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సెక్యూరిటీ సైబర్ నేరాల గురించి వివరించారు. ఆపద సమయంలో డయల్ 100, సైబర్ నేరాలకు 1930కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కంటోన్మెంటు బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు. - తిరుమలగిరి ఏప్రిల్ (ఆంధ్రజ్యోతి)



వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరం

మచ్చబొల్లారం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్, రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఆదివారం మచ్చబొల్లారం డివిజన్ రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ సిపాలి సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు సౌందరేశ్వర్ గురునాధరావు, రఘురాం శర్మ, లింగారావు, రాజసింహారెడ్డి, రామచంద్ర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోపాల్ రావు, పద్మ చారి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సభకు తరలివెళ్లిన నేతలు

బౌద్ధనగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): వరంగల్ ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బౌద్ధనగర్, సీతాఫల్‌మండి డివిజన్ల నుంచి కార్పొరేటర్లు, నాయకులు తరలివెళ్లారు. వరంగల్ సభకు వెళ్లే బస్సులకు సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. వారాసిగూడ చౌరస్తా నుంచి బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ, తదితరులు సభకు తరలివెళ్లారు.

పద్మారావునగర్..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆవిర్భవించి, 25 వసంతాల వేడుకలను జరుపుకొంటున్న ఏకైక ఉద్యమ పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం పద్మారావునగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలకు హాజరై పార్టీ పతాకాన్ని ఎగురవేశారు.

బన్సీలాల్‌పేట్‌లో..

జబ్బార్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలతతో కలసి పార్టీ జెండా ఎగురవేశారు.

మెట్టుగూడలో..

మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం రజతోత్సవ సభకు తరలివెళ్లారు. సికింద్రాబాద్ శాసన సభ్యుడు పద్మారావు గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అడ్డగుట్టలో..

బీఆర్ఎస్ సభకు సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ నుంచి సీనియర్ నాయకుడు నక్కా మధు ఆధ్వర్యంలో సీనియర్ నాయకురాలు భాగ్య, అడ్డగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయకుమారీ, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో తుకారాంగేట్ శాంతినగర్ నుంచి నాయకులు తరలివెళ్లారు.

తిరుమలగిరి..

రజతోత్సవ సభకు తిరుమలగిరి బొల్లారంల నుంచి కార్యకర్తలు, అభిమానులు బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. 8వ వార్డు మాజీ బోర్డు సభ్యుడు లోకనాథం, 7వ వార్డు నుంచి మాజీ బోర్డు సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు యువత, కార్మికులు సభకు వెళ్లారు.



పార్టీ జెండా ఎగురవేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్

వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

తార్నాక, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలానికి చెందిన పోతరాజు వెంకటేశ్వర్లు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఓయూలోని చరిత్ర విభాగంలో డా. పి. రమేష్ పర్యవేక్షణలో తెలంగాణ ఉద్యమంలో మాదిగల పాత్ర అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నానని ఆదివారం ఆయన తెలిపారు. వెంకటేశ్వర్లు ప్రస్తుతం ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేస్తున్నారు. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లు, తోటి పరిశోధన విద్యార్థులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



వెంకటేశ్వర్లు

యాదవ సంఘం అధ్యక్షుడి నియామకం

మారేడుపల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం కంటోన్మెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా జి.విజయ్ కిషోర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు యాదవ సంఘం అధ్యక్షులు బి.వెంకటేష్ యాదవ్ విజయ్ కిషోర్ యాదవ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. యాదవ సంఘం హక్కులు, సంక్షేమానికి కృషిని చేస్తానని హామీ ఇచ్చారు. పదవి బాధ్యతలు అప్పగించిన సంఘం అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.



జి.విజయ్ యాదవ్



రాష్ట్ర మత్స్యశాఖ అదనపు సంచాలకులు మురళీకృష్ణను కలిసి వినతిపత్రం సమర్పిస్తున్న రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశబోయిన రఘు

గంగపుత్రుల సమస్యలను పరిష్కరించాలి

బౌద్ధనగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గంగపుత్రుల సమస్యలను పరిష్కారించాలని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేశబోయిన రఘు రాష్ట్ర మత్స్యశాఖ అదనపు సంచాలకులు మురళీకృష్ణను ఆదివారం సంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. చేపల వేట గంగపుత్ర, బెస్త, గుండ్ల కులస్తుల జన్మహక్కని, గంగపుత్రులకు చేపల వేటపై హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర గౌరవ అధ్యక్షుడు కైరంకొండ యాదగిరి, కార్యదర్శి వంగల సుధాకర్, కార్యదర్శి కంటే సతీష్, కడప వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్టలో సేవాదళ్ జెండాను ఎగురవేసిన మహిళా సేవాదళ్ బృందం

సేవాదళ్ జెండా ఎగురవేసిన మహిళలు

అడ్డగుట్ట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెలలో ప్రతి ఆదివారం సేవాదళ్ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు మేరకు ఆదివారం సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జెండాను ఎగురవేశామని సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సంగీత, సికింద్రాబాద్ ఇన్‌చార్జి రామలీలలు తెలిపారు. మొదటిసారిగా అడ్డగుట్ట డివిజన్‌లో జెండాను ఎగురవేయడం ఆనందంగా ఉందని సేవాదళ్ మహిళలు తెలిపారు.



పూజలు

చేర్యాలలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం 17వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.

- తార్నాక, ఆంధ్రజ్యోతి



వరంగల్ సభకు బయలుదేరి వెళ్తున్న బస్సులను, కార్లను ప్రారంభించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి. బోయినపల్లి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస తదితరులు ఉన్నారు.

- (సికింద్రాబాద్-ఆంధ్రజ్యోతి)



రజతోత్సవ సభకు మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల రూప ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, సుజన్ ముదిరాజ్,సూరి, అజయ్, బాలాజీ, పరశురాం, మల్లేష్, సువర్ణ, చిత్రలేఖ, భవాని తరలివెళ్లారు. - (రెజిమెంటల్ బజార్, ఆంధ్రజ్యోతి)



వరంగల్ జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లే ముందు జెండా ఎగురవేస్తున్న జీహెచ్ఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యులు నర్సింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో మోండా డివిజన్ నుంచి నాయకులు.

- (రెజిమెంటల్‌బజార్, ఆంధ్రజ్యోతి)